## ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



**కందుకూరు శిఖరజనసాక్షి:** బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని కందుకూరులోని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) కార్యాలయంలో షేక్. అబ్దుల్లా ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాసరి వీరనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాసక గాండ్లహరిప్రసాద్ మాట్లాడుతూ తథాగత బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం ఈనాటి ఆధునిక సమాజానికి దిక్సూచి వంటిదని, శాంతి,సహజీవనానికి బౌద్ధం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం షేక్. అబ్దుల్లా మాట్లాడుతూ బుద్ధుని బోధనలు మానవాళికి ఏవిధంగా ఉపయోగపడతాయో వివరించారు. చలంచర్ల పెదబ్రహ్మయ్య బౌద్ధాన్ని విశ్వమానవ మతంగా కొనియాడగా,గేరా చిరంజీవి బుద్ధుడు ప్రబోధించిన పంచశీల సూత్రాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో దార్ల కోటేశ్వరరావు, మండూరి రమణయ్య,దాసరి మధు,ధన్యాసి మాల్యాద్రి,మెండానరసింహ, కసుకుర్తిఅంజయ్య,కొప్పోలుశ్రీను,గుడిపూడి వెంకటరావు,సుబ్రహ్మణ్యం,ఏపూరి మనోహర్,భగత్‌సింగ్,వలేటిమాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మేడే వర్ధిల్లాలి - బీటీఏ


**కందుకూరు శిఖరజనసాక్షి:** అంబేద్కర్ మేడే సందర్భంగా బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టాఫీస్ సెంటర్‌లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీటీఏ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె. అబ్దుల్లా మాట్లాడుతూ భార తదేశంలోని కార్మిక హక్కులన్నీ అంబేద్కర్ కృషి వల్లనే వచ్చాయని వివరించారు. రోజుకు 8గంటల పనిదినం,సంస్థలలో సంఘాలను పెట్టుకునే హక్కు,ఆరోగ్య భీమాహక్కు,అరునెలలకొకసారి డీ.ఎను పొందేహక్కు,ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ హక్కు లాంటి మొదలయిన ఎన్నోహక్కులు బాబాసాహెబ్ కృషి వల్లనే వచ్చాయని వివరించారు. ధర్మచెక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో మహిళా హక్కులన్నీ అంబేద్కర్ ద్వారానే వచ్చాయని వివరించారు. సమానవేతనహక్కు,మెటర్నటి లీవ్ లాంటి ఎన్నోహ క్కులు మహిళలకు కల్పించారన్నారు. బీటీఏ కందుకూరు డివిజన్ అధ్యక్షుడు మండూరి రమణయ్య మాట్లాడుతూ ముఖ్యంగా ఉద్యోగస్తులందరు పెన్షన్ పొందే హక్కును బాబాసాహెబ్ కల్పించారని ప్రస్తుత ప్రభుత్వాలు పెన్షన్ హక్కులాంటి వాటిని కాలరాస్తున్నాయని తిరిగి మనహక్కులకోసం పోరాడి సాధిం చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వివరించారు. పొన్నలూరు మండల బీటీఏ అధ్యక్షులు కసుకుర్తి అంజయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడు కునే బాధ్యత మన ందరిమీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ బీటీఏ ప్రధాన కార్యదర్శి కొప్పోలు శ్రీనివాసరావు,కందుకూరు మండల బీటీఏ గౌరవ అధ్యక్షులు ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం,చొప్పర కొండలరావు,మెండానరసింహం,కె వై కోటయ్య, భగత్‌సింగ్,కందుకూరు మండల బీటీఏ అధ్యక్షులు ధన్యాసి కోటేశ్వరరావు,వలేటి మాలకొండయ్య పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ,ఎమ్మెల్యే



**కందుకూరు శిఖరజనసాక్షి:** ఉలవపాడు మండలం అలగాయపాలెం-కొత్తరెడ్డిపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లురెడ్డి,తులసి దంపతుల కుమారుడు హరేరామ్,హాసిని వివాహ వేడుకలు గురువారం రాత్రి జరిగింది. ఈ వేడుకల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారితో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వివాహానికి హాజరై వధూవరులకు ఆశీర్వచనాలు అందజేశారు. వివాహ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను,నూతన దంపతులతో కలిసి కట్‌చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.







# పేదల ఇళ్లల్లో పింఛన్ల సంబరం

**కందుకూరు శిఖరజనసాక్షి:** ఎప్పటిలాగే ఒకటవ తేదీన కందుకూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. పింఛన్ నగదును అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు,ఇతర లబ్ధిదారులుసంతోషంతో పొంగిపోయారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ ఆశీర్వచనాలు అందించారు. శుక్రవారం ఉదయం,కందుకూరు మండలంలోని దొండపాడు ఎస్టీ కాలనీకి వెళ్లిన స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును చేతికి అందించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ సిబ్బంది,పార్టీనేతలతో కలిసి లబ్ధిదారుల ఇళ్లముంగిటకు వెళ్లారు. ఆప్యాయంగా పలకరించారు. వారి బాగోగులు విచారించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని నాగేశ్వరరావు వారికి గుర్తుచేశారు. తమకు అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయని,పింఛన్లతోపాటు ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యేతో అన్నారు. మా సపోర్టు కూటమి ప్రభుత్వానికేనని స్పష్టంగా చెప్పారు. కందుకూరు రూరల్ గ్రామాలకు రెండు,మూడునెలల్లో రామతీర్థం జలాలు రాబోతున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్థానికులకు తెలియజేశారు. 19 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఈ పథకం పూర్తయితే, మండల పరిధిలోని గ్రామాలకు తాగునీటి ఇబ్బందులన్నీ తొలగిపోతాయని చెప్పారు. ఎస్టీ కాలనీలో ప్రతి ఇంటి ఆవరణలో, బజార్ల వెంబడి పెద్ద సంఖ్యలో ఉన్న చెట్లను చూసి,ఎమ్మెల్యే నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఇలా పచ్చదనాన్ని పెంపొందించేందుకు శ్రద్ధ చూపాలని, అందుకు తగినట్లుగా గ్రామస్తులను ప్రోత్సహించాలని నేతలు,అధికారులకు ఎమ్మెల్యేసూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి,మాజీ అధ్యక్షుడు నార్నేరోశయ్య,గ్రామపార్టీ అధ్యక్షుడు సూరే వినోద్ రెడ్డి, పార్టీ నాయకులు బుస్సారెడ్డి వెంకటరెడ్డి, గుండాల గోపాల్ రెడ్డి, దారుకుమల్లి రామకృష్ణారెడ్డి,వంకదారిశ్రీను,రామాల శ్రీనివాసులు రెడ్డి,ఆవుల హజరత్తయ్య,గోనుగుంట వీరబ్రహ్మం,పోలంరెడ్డి హరినారాయణరెడ్డి,శివప్రసాదరెడ్డి,దార్లమాల్యాద్రి,కొమరగిరి శంకరయ్య,దార్ల మహేంద్రబాబు,నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు,నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, గొంది నర్సింగరావు పాలొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు శిఖరజనసాక్షి:** తాజాగా విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన కందుకూరులోని శ్రీనారాయణ సంస్థల విద్యార్థులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం టీడీపీ కార్యాలయంలో అభినందించారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన వి.శ్రీరామకృష్ణ (598)ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా అక్షయ (596),కీర్తన(594),హన్సిక(592),హిమశ్రీ(589)లను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువుల్లోనూ రాణించి మంచి స్థాయికి చేరుకోవాలని,తల్లి దండ్రులకు,సొంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. క్లస్టర్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి,ప్రిన్సిపల్ అనీస్‌భాను,పాల్గొన్నారు.


## లింగసముద్రంలో ఘనంగా మేడే వేడుకలు

**లింగసముద్రం శిఖరజనసాక్షి:** లింగసముద్రంలో మేడే వేడుకలను శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పులి చిన రాగవులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి. సామ్రాజ్యవాదం నశించాలి. సోషలిజం,వర్ధిల్లాలి,4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణత్యాగంతో ఏర్పడిన ఎర్రజెండాను, కాపాడుతామని దీక్షబూనారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దాసరి అక్కయ్య,అంగన్‌వాడీ నాయకులు, సిహెచ్ రమాదేవి,హెచ్‌ప్రభావతి,సరోజిని,ప్రమీల,ఎస్‌కే ఫరియమా,ఆయాలు కుమారి, భవన నిర్మాణ కార్మికులు,కే మాలకొండయ్య, ఎం మాధవరావు, ఎం.శుభాన్ పాల్గొన్నారు. మేడేకి సంఘీభావంగా మాజీ ఎంపీపీ బాలకోటయ్య,మాజీ సర్పంచ్ నాగేశ్వరావు మద్దతు తెలియజేశారు.




## శారీరక దృఢత్వం,మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి -కలెక్టర్ రాజాబాబు





**ఒంగోలు శిఖరజనసాక్షి:** శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శుక్రవారం స్థానిక మినీ స్టేడియంలో ఆయన ప్రారంభించారు. వివిధ విభాగాలలో విద్యార్థుల ప్రదర్శనను కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడ వెనుక ఒక శాస్త్రీయ దృక్పథం ఉందన్నారు. అందుకే క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్దపేట వేస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి అన్నారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలకు కూడా విద్యార్థుల్లో జరుగుతాయని చెప్పారు. ఒంగోలులో ఒక క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు కూడా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజ రాజేశ్వరి,స్టెప్‌సీఈఓ శ్రీమన్నారాయణ, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.సురేష్,రాష్ట్ర కరాటే అసోసియేషన్ కార్యదర్శి ఎన్.మోహన్‌రావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.భాస్కరరావు పాల్గొన్నారు.

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.